ప్రజాశక్తి

ఆదివారం 31 డిసెంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







విజయవాడలో మున్సిపల్ కార్మికుల ఆందోళన



అంగన్‌వాడీల సమ్మెకు వామపక్షాల మద్దతు



చెవిలో పూలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు

ఉద్యమ హోరు... నిరసనల జోరు

- ధర్నాలతో దద్దరిల్లుతున్న ధర్నా చౌక్‌లు
- 19వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె
- కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ఆందోళన
- అదే బాటలో సమగ్ర శిక్ష ఉద్యోగులు

2019 ఎన్నికలకు ముందు పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో పలు రంగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు రగిల్చిన ఉద్యమ హోరు ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఎక్కడికక్కడ ఆందోళనలు, నిరసనలను ఉధృతం చేశారు. మచిలీపట్నం, విజయవాడ ధర్నా చౌక్‌లు ధర్నాలతో దద్దరిల్లుతున్నాయి. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారానికి 19వ రోజుకు చేరుకుంది. విజయవాడలో సమ్మె శిబిరాన్ని సిపిఎం, సిపిఐ, ఐద్వా రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, డి.రమాదేవి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, మంతెన సీతారాం సందర్శించి మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. మెడకు ఉరితాళ్లు బిగించుకుని, మానవహారాలు నిర్వహిస్తూ నిరసనలు కొనసాగిస్తున్నారు. విజయవాడ, మచిలీపట్నంలో సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులు చేపట్టిన సమ్మె 11వ రోజూ కొనసాగింది. విజయవాడలో గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బకాయిలు మంజూరు చేయాలని, ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ పోరుబాట పట్టింది.

... పూర్తి వార్తలు లోపలి పేజీల్లో



గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా



కంకిపాడులో అంగన్‌వాడీ మెడకు ఉరితాళ్లు



పారిశ్రామికవేత్తల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

కృష్ణాలో పరిశ్రమలు స్థాపించండి

పారిశ్రామికవేత్తలతో కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉంటుందని, యువ పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. శనివారం కలెక్టరేట్లో జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, మల్లవల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమల అధినేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నంలో కృష్ణా విశ్వవిద్యాలయం, ప్రభుత్వ మెడికల్ కళాశాల వంటి ప్రభుత్వ సంస్థలు ఉన్నాయని, త్వరలో మచిలీపట్నం పోర్టు రాబోతోందని తెలిపారు. విజయవాడ అంతర్గత బైపాస్ ఇబ్రహీంపట్నం నుండి కాజ వరకు ఇప్పటికే ఏర్పాటైందని, పెదఆవుటపల్లి నుండి కాజ వరకు తూర్పు బైపాస్ త్వరలో రానుందని చెప్పారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు సత్వరమే మంజూరు చేయడంతో పాటు, పారిశ్రామికవేత్తలకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. ఆక్వా రంగం అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. పారిశ్రామిక వృద్ధితో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. హోటల్ రంగంపైనా దృష్టి పెట్టాలని సూచించారు. మల్లవల్లి పారిశ్రామికవాడ విస్తరణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మల్లవల్లి పారిశ్రామికవాడలో పోలీస్‌స్టేషన్, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పారిశ్రామికవేత్తలు కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వెంకట్రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజు, సహాయ కమిషనర్ స్టేట్ ట్యాక్స్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హోమ్ వర్కు చేయలేదని

విద్యార్థిని చితకబాదిన టీచర్

- శ్రీ చైతన్య స్కూల్ నిర్వాకం
- స్కూల్‌కు షోకాజ్ నోటీసులు : డిఇఒ
- ఉపాధ్యాయుడిపై కేసు నమోదు



విద్యార్థి శరీరంపై గాయాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : విద్యార్థి హోమ్ వర్క్ చేయలేదనే కారణంతో నగరంలోని శ్రీ చైతన్య స్కూల్ ఉపాధ్యాయుడు విద్యార్థిని చితకబాదటంతో విద్యార్థి తీవ్ర గాయాలయ్యాయి. దీనితో నగరంలోని కరెన్సీ నగర్ చైతన్య పాఠశాల వద్ద శనివారం తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేయడంతో పాఠశాల వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కరెన్సీనగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి హోమ్ వర్కు చేయకపోవంతో పాఠశాలలో ని ఉపాధ్యాయుడు తీవ్రంగా కొట్టాడు. దీనితో తీవ్ర గాయాలైన విద్యార్థిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. విద్యార్థి హోమ్ వర్క్ చేయకపోవడంతో విద్యార్థిని మందలించి హోమ్ వర్క్ చేయించాల్సిన ఉపాధ్యాయుడు విచక్షణా రహితంగా కొట్టడం (మిగతా 6లో)

పుస్తక ప్రదర్శన కళకళ



వార్త 8లో



పుస్తకాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

పేరకలపాడులో ఎంఎల్‌ఎ పర్యటన

ప్రజాశక్తి - కంచికచర్ల : పేరకలపాడులో శనివారం నందిగామ ఎంఎల్‌ఎ డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు 'గడపగడపకు – మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ – ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 'జగనన్నకు చెబుదాం', 'జగనన్న సురక్ష' అనే కార్యక్రమాలను కూడా ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యుటియఫ్ చేస్తున్న పోరాటాలు అభినందనీయమని ఎంఇఒలు బి.బాలాజీ, ఆదూరి వెంకటరత్నం అన్నారు. స్థానిక ఎంఆర్‌సి భవన్‌లో శనివారం యూటియఫ్ 2024 కేలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల్లో యుటిఎఫ్ సంఘం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. యుటియఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎం.రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి డి.హరి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పులి శ్రీనివాస్‌రావు, మండల కార్యదర్శి కోపూరి నాగేశ్వరరావు, నాయకులు చలపతిరావు, రామారావు, కుమారస్వామి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బిబిఎ కోర్సుకు సర్టిఫికెట్

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిబిఎ (లాజిస్టిక్స్) కోర్సుకు సంబంధించి లాజిస్టిక్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (ఎల్ఎస్‌సి) చెన్నై సంస్థతో ఉన్న ఒప్పందం మేరకు సర్టిఫికెట్ ఆఫ్ కొలాబరేషన్‌ను ఆ సంస్థ జారీ చేసిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇ.రవి శనివారం తెలిపారు. ఈ సర్టిఫికెట్ ప్రకారం బిబిఎ లాజిస్టిక్ కోర్స్‌కు విద్యాసంవత్సరం 2022–23 నుండి 2026–27 వరకు అమల్లో ఉంటుందన్నారు. కమిషనరేట్ ఆఫ్ కాల్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్, లక్కిరెడ్డి హనుమ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లాజిస్టిక్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన ఒప్పందం మేరకు ఈ సర్టిఫికెట్ జారీ చేసినట్లు తెలిపారు. దీనివల్ల డిబిఎ లాజిస్టిక్ కోర్సుకు గుర్తింపు లభిస్తుందన్నారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - మైలవరం : ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ దుర్మరణం చెందిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో శనివారం జరిగింది. వివరాల ప్రకారం గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన మల్లారపు వెంకట్రావు, భార్య వెంకాయమ్మ మామిడి తోటలు కాపలా కాస్తూ ఉంటారు. శనివారం ఉదయం కూరగాయలు కొనుక్కొని ద్విచక్ర వాహనంపై చిన్న నందిగామ వెళ్తుండగా స్థానిక పశువుల ఆస్పత్రి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వెంకాయమ్మరోడ్డుపై పడింది. బస్సు వెనుక చక్రం తలపైకి ఎక్కటంతో తల నుజ్జునుజ్జయి మృతిచెందింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా

ప్రజాశక్తి - విసన్నపేట : ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ నున్న వికాస్ ఇంజినీరింగ్ కళాశాలకు కాకినాడ జెఎన్‌టియు పర్మినెంట్ అఫిలియేషన్‌ను ఢిల్లీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అటానమస్ హోదాను మంజూరు చేశాయని వికాస్ విద్యా సంస్థల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. దీనికి సంబంధించిన కాపీలను జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ జి.ప్రసాదరాజు చేతుల మీదుగా సంస్థ చైర్మన్‌తో పాటు అకడమిక్ అడ్వైజర్ నరెడ్ల కీర్తి అందుకున్నట్లు తెలిపారు.

తిరువూరు కౌన్సిల్‌లో వాగ్వివాదం

ప్రజాశక్తి- తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ గత్తం కస్తూరి బాయి దక్షిణ అధ్యక్షతన శనివారం వాడి వేడిగా జరిగింది. పట్టణంలో నెలకొన్న సమస్యలపై ప్రతిపక్ష టిడిపి, అధికార పక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే పారిశుధ్య పనులు చేసేవారు లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎందుకు చూడటం లేదని టిడిపి కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ హుస్సేన్, నాళ్ల సురేంద్ర ప్రశ్నించా రు. ప్రత్యామ్నాయ మార్గాల కోసమే ఈ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అధికార పక్ష సభ్యులు పర్సాశ్రీనివాసరావు తెలిపారు. కౌన్సిల్ సమావేశాలు జరిగేటప్పుడు తప్ప నగర పంచాయతీలో జరిగే ఏ సమావేశాలకు మాకు సమాచారం ఇవ్వటం లేదని అధికార పార్టీ కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, మూడు దుర్గారావు, పరసా సత్యనారాయణ ప్రశ్నించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పలువురు నాయకుల మద్దతు



విజయవాడలో మాట్లాడుతున్న రామకృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించనట్లయితే రాష్ట్రంలోని రాజకీయపక్షాలు, కార్మిక, ప్రజాసంఘాలు ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సి వస్తోందని పలు రాజకీయపార్టీల నేతలు హెచ్చరించారు. అంగన్‌వాడీల సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరింది.నగరంలోని ఎమ్మెల్యేలు, ఎంపిల ఇళ్లకు వెళ్లి యూనియన్ ప్రతినిధి బృందం వినతిపత్రాలను అందజేసింది. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, గద్దె రామమోహన్‌కు ప్రతినిధి బృందం స్వయంగా వినతిపత్రాలను అందజేయగా, పశ్చిమ సిటీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ...అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తూ, ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నానికి ఒడిగడుతుందని విమర్శించారు. ప్రతి అంగన్‌వాడీ వర్కర్‌కు గతంలో ఉన్న రూ. 10,500లకు తోడు ఒక వెయ్యి అదనంగా పెంచిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ...తాను రూ.నాలుగు వేలు అదనంగా పెంచాననే ప్రచారం చేస్తుందని, ఇటువంటితప్పుడు ప్రచారాన్ని ఆపాలని హితవుల పలికారు. వేతనాలు పెంచి, గ్రాట్యూటీ అంశంపై కొత్త సంవత్సరంలోనన్నా గుడ్ న్యూస్ చెప్పాలని హితవు పలికారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ...అంగన్‌వాడీ మహిళలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా నిలబడలేదని, రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి మహిళాలోకం తగిన బుద్ధి చెప్తుందని హెచ్చరించారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ...అంగన్‌వాడీ మహిళలను రోడ్డుమీదకు నెట్టేసి, వారి సమస్యలను పట్టించుకోకపోవడం అత్యంత దారుణమన్నారు. సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు పోలారీ, ఆర్ఎస్‌పి నాయకులు రవికాంత్, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డివి కృష్ణ, జైభారత్ నేషనల్ పార్టీ నాయకులు జెడి లక్ష్మీనారాయణ, నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం అప్పారావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు హరనాథ్, అంగన్వాడీ హెల్పర్స్ అండ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మంతెన సీతారాం, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భూషణం మాట్లాడారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.గజలక్ష్మీ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, నాయకులు జయనీరత్నకుమారి, బి యల్లారాణి, ఉమాదేవి, శ్రామిక మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమల, సిఐటియు నాయకులు ఎంవి సుధాకర్, కె దుర్గారావు, పాల్గొన్నారు. **మైలవరం :** ఎంపిడిఒ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారం 19వ రోజుకు చేరుకుంది. మైలవరం సెక్టార్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ లీడర్లు పుష్ప కుమారి, సిహెచ్.శారద సమ్మెలో పాల్గొన్న వారికి పూలమాల వేసి సమ్మెను ప్రారంభించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, అంగన్వాడీలు, అంగన్వాడీ హెల్పర్లు పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సిఐటియు ఆధ్వర్యంలో నిరవధికంగా నిర్వహిస్తున్న సమ్మె తిరువూరులో విజయవంతంగా కొనసాగుతుంది. తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో శనివారం అంగన్వాడీలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను ఐద్వా నాయకురాలు పంతంగి తులసిరాణి ప్రారంభించారు. **నందిగామ :** నందిగామ పట్టణంలో ఆర్.డి.ఓ కార్యాలయం దగ్గర అంగన్వాడీ వర్కర్స్ చేస్తున్న పోరాటానికి ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్ జాహిద మాట్లాడారు. **జగ్గయ్యపేట:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో 19 వరోజుకు చేరింది. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాము, అంగన్వాడి యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ విశాలాక్షి, పాల్గొన్నారు.




జగ్గయ్యపేటలో



మైలవరంలో



నందిగామలో



తిరువూరులో

సమస్యల పరిష్కారం పట్ల కాలయాపన తగదు

మున్సిపల్ కార్మికుల సమ్మెలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్.బాబూరావు



విజయవాడలో మానవహారం

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె 5వ రోజుకు చేరుకుంది. శనివారం నాడు విజయవాడలో ధర్నాచౌక్ వద్ద వేలాది మంది పారిశుద్య కార్మికులు ధర్నా, మానవహారం నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఆందోళనకు పలు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు తమ మద్దతు, సంఘీభావాన్ని తెలిపాయి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబసు అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ పోటీ కార్మికులతో పనులు చేయించుకుంటూ, కాంట్రాక్టులతో సమ్మెలో కూడా అధికార పార్టీ నేతలు సొమ్ము చేసుకోవడాన్ని దుయ్యబట్టారు. ఉత్తుత్తి చర్చలతో ప్రభుత్వ కాలయాపన చేయడం కాకుండా నిర్దిష్ట చర్చలతో ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ఒకవైపు చర్చలంటూనే, మరోవైపు సమ్మె విచ్చిన్నానికి ప్రయత్నాలు చేయటం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారంపై శ్రద్ధ పెట్టడం లేదనీ, సమ్మె విరమించమని విజ్ఞప్తులు తప్ప, పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. పెరుగుతున్న ధరలు, పన్నుల భారాలతో పేదలు సతమవతవుతున్నారనీ, కార్మికుల నిజవేతనాలు పెరగకపోవడంతో మరింత దుర్భర పరిస్థితుల్లోకి ప్రజలు నెట్టబడుతున్నారని అన్నారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో విజయవాడ సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, సిపిఎం ఈస్టు సిటీ నాయకులు బి.చిన్నారావు, పి.కృష్ణ, కె.రమణ, డి.వరప్రసాద్, సిఐటియు సెంట్రల్ సిటీ నాయకులు కె.దుర్గారావు, వై.సుబ్బారావు, ఎం.బాబూరావు, సిటీహాకర్స్ నాయకులు మురళీ, భూలోకం, బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు రమాదేవి, వెహికల్ డిపో యూనియన్ నాయకులు దేవుడు, రాంబాబు తరదితరులు ఉన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగరనాయకులు కె.తిరుపతమ్మ, జి.లక్ష్మీ, విజయలక్ష్మీ, కృష్ణవేణి, పద్మ, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ కోరుతూ 5వ రోజు చేరిన సమ్మెలో భాగంగా కొండపల్లి మున్సిపల్ కార్మికులు శనివారం చెవుల్లో పూలు, నల్ల రిబ్బన్ లతో మూతికి కట్టుకొని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియుతో చర్చలు జరపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. రాత్రి సమయంలో కూడా టెంట్స్‌లోనే జాగారం చేస్తున్నారు. పోటీ కార్మికుల పనిలో చేరడానికి వస్తారనే సమాచారంతో రాత్రి అంతా రోడ్ల పైనే గస్తీ కాస్తున్నారు. కొండపల్లి మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని శనివారం మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. సాయంత్రం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో చెత్తని తొలగించడానికి వేరే వర్కర్‌ని తీసుకువచ్చి పని చేయించేందుకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధి పోలీసు వారి సహకారంతో శిబిరం వద్దకు రాగా అక్కడ వాగ్వివాదం చోటుచేసుకుంది. **జగ్గయ్యపేట:** మున్సిపల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కోసం శనివారం ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో కార్మికులు మోకాళ్ళపై ఉండి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కౌన్సిలర్ లను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్.రామనాథం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు. **తిరువూరు :** మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు చేస్తున్న సమ్మె ఐదో రోజు శనివారం కూడా తిరువూరులో కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు.



ఇబ్రహీంపట్నంలో



ఇబ్రహీంపట్నంలో సాయంత్రం వాగ్వివాదం



జగ్గయ్యపేటలో



తిరువూరులో

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు వీలుగా ఓట్ల లెక్కింపు గదులను సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి మచిలీపట్నం లోని కష్ణా విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాకును సందర్శించారు. రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఏడు శాసనసభ నియోజక వర్గాలు, మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమం విశ్వవిద్యాలయంలో జరగనుందన్నారు. ఇందుకోసం అవసరమైన ఓట్ల లెక్కింపు హాళ్లను, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి ఎంపిక చేశారు.అక్కడక్కడా సీలింగ్ తదితర మరమ్మతులు వెంటనే చేయాలని సూచించారు.ఓట్ల లెక్కింపు సిబ్బంది, రాజకీయ పార్టీల అభ్యర్థుల ఏజెంట్లు రాకపోకలకు వీలుగా కౌంటింగ్ హాలు విశాలంగా ఉండాలని సూచించారు.ఓట్లు లెక్కింపు కోసం వచ్చే వారి వాహనాలను నిలిపేందు కోసం అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంట



విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జి జ్ఞానమణి, డిఆర్ఓ పెద్దిరోజా, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి, డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, తహసిల్దార్ శ్రీవిద్య పాల్గొన్నారు.



ఐవిఎం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. శనివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని ఐవీఎం హోంలో ఐవీఎం-2024 నూతన సంవత్సరం కాలెండరును సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐవీఎం ట్రస్ట్ సభ్యులు ఎన్.ఫణి, పీ.రాజేష్, జీ.ప్రసాద్, విశ్రాంత డీఎస్పీ కే.హరి రాజేంద్రబాబు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసికోల్లాసం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి పెదపారుపూడి : యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రీడలు శారీరిక మానసిక ఉల్లాసా నిస్తాయని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ అన్నారు. శనివారం వానపాముల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత లో ఉత్తేజాన్ని నింపి క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడ ప్రతిభను వెలికి తీయటానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడు తున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో క్రీడాకారుల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చూపాలన్నారు. క్రీడల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్ సర్పంచులు పాతూరి రమేష్, గొళ్ళ సోమేశ్వరరావు ,పునుకొల్లు శివరామ ప్రసాద ,సచివాలయ మండల కన్వీనర్ జాజుల చిన్నారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి.. గన్నవరం :** ఆడుదాం ఆంధ్రా శనివారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో చిన ఆవుటపల్లి రెండు సచివాలయాల పరిధిలో జరిగిన క్రికెట్ పోటీ ని సర్పంచ్ గోగులమూడి విజయ లక్ష్మి దుర్గారావు ప్రారంభించారు. గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త శ్రీ ధనియాల నాగరాజు , పి. డి మీరా సాహెబ్, పంచాయతీ కార్యదర్శి నాగ లక్ష్మి , మహిళా పోలీస్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : డీజేఆర్ ట్రస్టు ద్వారా ధతులో తెలుగు యువత జిల్లా అధ్య క్షుడు దండమూడి చౌదరి స్వయం ఉపాధికి స హాయ సహకారాలు అందించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. దండమూడి జనార్ధనరావు, రామతులశమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉయ్యూరు పట్టణ, మండలపరిధిలో యువకులు, చిరువ్యాపారులు, కుల వత్తుల వారికి షుమారు రూ. 4 లక్షల విలువచేసే బడ్డీలు, తోపుడు బండ్లు శనివారం అందజేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, కాటూరు



ఎంపీటీసీ సజ్జా అనూష, మండల కార్యద ర్శి కె శరత్, పార్టీ నాయకులు జయదేవ్, వేమూరి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ రెడ్డి, కౌన్సిలర్ పలియాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలోని ఒకటవ వార్డులో తెలుగుదేశం ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డులో ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), బూత్ ఇంఛార్జి శీలం శ్రీను, కొల్లిపర పద్మాకర్, డాంగే కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్:** రాష్ట్రాభివద్ధి, ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ తోనే సాధ్యమని, రాష్ట్రాభివద్ధికి చంద్రబాబు గ్యారంటీ అయితే నియోజకరవర్గ అభివద్ధికి నాది గ్యారంటీ అని టీడీపీ గన్నవరం ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు.బాపులపాడు మండలం అంపాపురం, ఓగిరాల టీడీపీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బాబు షశ్యూరిటీ- భవిష్యతు బికు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. గ్రామ కమిటీ అధ్యక్షులు సూరెడ్డి బెనర్జీ, సజ్జా చలమారావు, కార్యదర్శులు "గొడ్డ పాటి నాగరాజు, కగ్గా



ఘంటసాల మండలం శ్రీకాకుళంలో కరపత్రాలు పంచుతున్న దృశ్యం

గని, మేడికొండ సోంబాబు, మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని ఒకటో వార్డులో టిడిపి జనసేన పార్టీల ఆధ్వర్యంలో బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మండలి వెంకట్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ టిడిపి జనసేన అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, పార్టీ నాయకులు బం డే రాఘవ, బచ్చు రఘునాథ్, షేక్ బాబావాలి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : బంటుమిల్లి మండలం ముంజలూరు గ్రామానికి చెందిన బసవ పాండురంగ కు ప్రమాదం జరగడంతో కాలుకు శస్త్ర చికిత్స చేశారు. కుటుంబ అవసరాల కోసం మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకష్ణ శనివారం పదివేల రూపాయలు నగదును అందజేసారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డిప్రసాద్, డివిజన్ ఇన్చార్జులు జనసేన పార్టీ నాయకులు కర్రి మహేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ :మచిలీపట్నం మండలం అరిసేపల్లి గ్రామానికి చెందిన సాక్షి సుబ్రహ్మణ్యం వారి కుమార్తె జ్ఞాపకార్థం శనివారం ఎం పీ పి పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్ లు, హిందీ-తెలుగు ప్రైమరీ రీడింగ్ బుక్,హిందీ కాపీ రైటింగ్ బుక్, స్టేషనరి తో పాటు తిను బండారాలను కానుకగా పంపిణీ చేశారు. ఎస్ ఎం సి చైర్మన్ ఎం శివపార్వతి, ప్రధానోపాధ్యాయుడు జె ప్రసాదరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో విలువలు నశించాయి : గోరేటి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రస్తుత రాజకీయాలలో విలువలు నశించిపోయి ధన ప్రవాహం మితిమీరి పోయిందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు, ప్రజాకవి గోరేటి వెంకన్న ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అవనిగడ్డకు విచ్చేసిన ఆయన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ను ఆయన స్వగహంలో కలిశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల లో తప్ప ఉభయ రాష్ట్రాలకు చెందిన తెలుగు ప్రజలు ఒకే తాటిపై సమైక్యంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రంగాలలో కార్పొరేట్ మార్కెట్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ఇది భాషను ధ్వంసం చేయడం ద్వారా సామ్రాజ్యవాదుల పెత్తనానికి కుట్ర జరుగుతుందన్నారు. తమిళ భాష పై ధ్వంసం చేసే కుట్రలను వారు అంగీకరించకుండా ఉద్యమాల ద్వారా ప్రతికడిస్తున్నారని గుర్తు చేశారు. అన్ని భాష లు ఆయా సమాజాల జీవన విధానంతో మమేకమై ఉంటాయన్నారు. భావజాలాలను ఎవరు హతమార్చలేరని స్పష్టం చేశారు. తెలంగాణ శాసనమండలి సభ్యునిగా తెలుగు భాష అభివద్ధికి తన వంతు కషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే సాహిత్య అకాడమీ పేరిట తెలుగు భాష అభివద్ధికి విశేషంగా కషి జరుగుతుందన్నారు. అంతకుముందు తన స్వీయ



వెంకన్నను సత్కరిస్తున్న బుద్ధప్రసాద్

కవితలు పాటలు ద్వారా అలరించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మాజీ శాసనసభ్యులు దేవినేని మల్లికార్జునరావు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, రచయిత డాక్టర్ గుడిసే విష్ణు ప్రసాద్, ప్రముఖ జానపద గాయకులు సురగం రామకష్ణ, టిడిపి నాయకులు యా సం చిట్టిబాబు పాల్గొన్నారు.

మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని నందమూరు వైన్ షాప్ నందు సూపర్వైజర్గా పనిచేస్తున్న విశ్వనాథపల్లి రత్నాకర్ శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల ప్రకారం నందమూరి వైన్ షాప్‌ను శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేయగా స్టాకు షార్టేజ్ రావడంతో సదరు షార్టేజ్ తాలూకు సొమ్ము తక్షణమే కట్టాలని ఒత్తిడి చేయడంతో మనస్థాపం చెందిన రత్నాకర్ భయంతో తన స్వగ్రామమైన మానికొండ వెళ్లి చీరతో ఉరేసుకున్నాడు. ఈ విషయంపై రత్నాకర్ సోదరుడు అవినాష్ ఉంగుటూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వరికుప్ప దగ్ధం

ప్రజాశక్తి-కోడూరు : వరికుప్ప దగ్ధమైన సంఘటన కోడూరు మండలం లింగారెడ్డిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని నక్కవానిదారి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అప్పికట్ల నారాయణ రావు 60 సెంట్ల పొలంలో ఉన్న వరి కుప్పను శనివారం ఉదయం గుర్తు తెలియని



దుండగులు నిప్పు అంటించడంతో పూర్తిగా దగ్ధమైంది. సంఘటనా స్థలాన్ని కోడూరు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, అవనిగడ్డ అగ్నిమాపక సిబ్బంది ప్రసాద్ పరిశీలించారు.55 వేల వరకు నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా వేశారు. ఈ విషయంపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోడూరు ఎస్సై తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ఇదేవిధంగా నక్కవానిదారి గ్రామంలో ఇదే విష సంస్కతి కొనసాగటంతో చుట్టుప్రక్కల రైతులు 5 నెలలు కష్టపడి సంపాదించుకున్న పంటను ఎప్పుడు ఎవరు ఎలా నాశనం చేస్తారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నూతన సంవత్సరం సంతోషంగా గడుపుకోవాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - గుడివాడ : నూతన సంవత్సర వేడుకల పేరుతో మద్యం సేవించి రోడ్లపై ఇష్టం వచ్చినట్లు వాహనాలు నడిపితే సహించేది లేదని గుడివాడ డిఎస్పి పి శ్రీకాంత్ హెచ్చరించారు. శనివారం తన ఛాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద లేదా పోలీసులు



మట్లాడుతున్న డిఎస్‌పి శ్రీకాంత్

అనుమతించిన చోట్ల సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు 31వ తేదీ అర్ధరాత్రి పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో విధుల్లో ఉంటూ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఆర్భాటాలకు పోయి అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి పిచ్చి వేషాలు వేస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీకాంత్ హెచ్చరించారు.

నవోదయ విద్యాలయం తనిఖీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు జీవననైపుణ్యాన్ని కూడా బోధించాలని జిల్లా విద్యాశాఖాధికారి తాహెరాసుల్తానా ఉపాధ్యాయుల కు సూచించారు. వేలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ, హైస్కూల్ను శనివారం తనిఖీ చేశారు. తరగతి గదులకు వెళ్లి బోధనాపరమైన అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చేస్తున్న కూరగాయల పెంపకం, డ్రాయింగ్ తదితర విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విద్యార్థులతో కలిసి చేస్తున్న వివిధ కార్యక్రమాలపై సంతప్తి వ్యక్తం చేశారు. తదనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి లెసన్ప్లేన్, తదితర విషయాలపై పలుసూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి జానీసాహెబ్, సభ్యులతో పాటు మండల విద్యాశాఖాధికారి శ్రీరాంబాలాసింగ్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఆందోళనలతో దద్దరిల్లుతున్న ధర్నాచౌక్

ప్రజాశక్తి-విజయవాడ : ధర్నాలు... సమ్మెలతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ధర్నా చౌక్‌లు దద్దరిల్లుతున్నాయి. కనీస వేతనం రూ.26 వేలు, పర్మినెంట్ చేయాలని, గ్రాట్యూటీ మంజూరు చేయాలని, పని భారం తగ్గించాలని, సంక్షేమ బోర్డు అమలు చేయాలని తదితర న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ, కార్మికవర్గం రోడ్డు మీదకొచ్చి ఆందోళనలు చేస్తుండటంతో ఆయా రంగాలు కార్యకలాపాలు లేక పూర్తిగా స్తంభించిపోయాయి. ఉద్యోగ, కార్మికుల నినాదాలతో పట్టణాలు, నగరాలు, మండల స్థాయిల్లోని ధర్నా చౌక్‌ల్లో మారుమోగుతున్నాయి. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా అన్ని మండల, మున్సిపల్, పట్టణ, నగరాల స్థాయిల్లో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారు. 19 రోజుల నుంచి అంగన్‌వాడీలు, 11 రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఐదు రోజుల నుంచి మునిసిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. 36 గంటల పాటు ఆశా వర్కర్లు మహాధర్నా వంటావార్పు, భవన నిర్మాణ కార్మికులు ఒక రోజు ధర్నా, ఎపి గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు. విఆర్‌ఎలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. తమకు వేతనాలు పెంచాలని, పని భద్రత కల్పించాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఉమ్మడి కృష్ణా వ్యాప్తంగా వార్డు వాలంటీర్లు నిరసనలు తెలుపుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. అనేక రంగాలకు చెందిన ఉద్యోగ, కార్మికులు ఆందోళన బాట పట్టడానికి సిద్దంగా ఉన్నారు. ఎన్‌టిఆర్, కృకృజిల్లాలోని విజయవాడ, బందర్ నగరపాలక సంస్థలు, జగ్గయ్యపేట, కొండపల్లి-ఇబ్రహీంపట్నం, నందిగామ, తిరువూరు, పెడన, గుడివాడ, వైఎస్ఆర్ తాడిగడప, ఉయ్యూరు తదితర మునిసిపాలిటీలు, నగరపంచాయతీలు, మండల కేంద్రాల్లో ఆందోళనలు ఉధృతంగా నడుస్తున్నాయి. అంగన్‌వాడీల సమ్మెతో ఎన్‌టిఆర్ జిల్లాలోని 1450 కేంద్రాల్లోని 2,850 మంది అంగన్‌వాడీలు, ఆయాల సమ్మెతో కేంద్రాలన్నీ స్తంభించిపోయాయి. కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోరుతూ విజయవాడలో ఐదు వేల మంది 11 విభాగాల్లోని కార్మికవర్గం సమ్మె చేస్తుండటంతో ఎక్కడ పనులు అక్కడ నిలిచిపోయాయి. మునిసిపాలిటీలు, నగరాలు, మునిసిపాలిటీలు చెత్త, వ్యర్థాలతో గబ్బెత్తిపోతున్నాయి. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను ప్రతిపక్ష నేతగా ఉన్న కాలంలో చేసిన పాదయాత్ర సందర్భంగా ఉద్యోగ, కార్మికులకు ఇచ్చిన హామీలు వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడిచినా ఏ ఒక్కరి సమస్య పరిష్కారం కాకపోగా, ఆయా సమస్యలతో ఉద్యోగ, కార్మికవర్గం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని... తాను "మాట తప్పను...మడమ తిప్పను" అన్న మాటలకు ...తీరా నాలుగున్నరేళ్లు గడిచినా కానీ ఏ విధమైన పరిష్కారం కనిపించకపోవడంతో అన్ని రంగాల్లోని ఉద్యోగ, కార్మికవర్గం తీవ్ర ఆగ్రహంతో ఉద్యమ బాట పట్టారు.



వీక్షణం

ఎన్నికలు కేవలం మరో మూడు మాసాలు మాత్రమే ఉన్న నేపథ్యంలో ఈ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవాలని అన్ని రంగాలకు చెందిన ఉద్యోగ, కార్మికులు ఉద్యమ బాటపట్టారు. ఏ ఒక్క రంగంలోని ఉద్యోగ, కార్మికుల సమస్య పరిష్కారం కాకపోగా, ఇంకా సమస్యలు పెరిగిపోయాయి. ధరలు పెరిగిపోవడం, చాలీ చాలనీ వేతనాలు, పని భారం, అధికారుల వేధింపులు, పని భద్రత లేకపోవడం వంటి సమస్యలతో ఉద్యోగ కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

- రాజు

దుర్గగుడిలో జస్టిస్ శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్, డెంటల్, నర్సింగ్, ఫిజియోథెరపి, పారామెడికల్ కాలేజిస్ హైపవర్ కమిటీ చైర్మన్ జస్టిస్ జి.శ్యామ్ ప్రసాద్ శనివారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా జస్టిస్ శ్యామ్ ప్రసాద్‌ను శ్రీ నగరాల మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం ఆలయ కమిటీ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి), గౌరవ అధ్యక్ష్యులు బెవర సూర్యనారాయణ, కార్యవర్గసభ్యులు పోతిన బేసికంతేశ్వరుడు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం చిత్రపటాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పిళ్లా రవి, రాకేష్ పబ్లిక్ స్కూల్స్ అధినేత నాగోతి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్.పుష్పలత, రత్న శ్యాంబాబులచే యుటిఎఫ్ డైరీ-2024, క్యాలెండర్, సిఎల్ బుక్స్, స్టిక్కర్స్, ఉపయోగకరమైన టీచర్ హ్యాండ్ బుక్ కం శాలరీ పాస్ బుక్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బి.రెడ్‌స్టార్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమర్ నాయక్, ఆర్మ్ స్ట్రాంగ్, కష్ణారావు గారు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నవరత్నాలు కాదు నవ మోసాలు'

ప్రజాశక్తి - మైలవరం : సిఎం జగన్ ప్రకటించిన నవరత్నాలు కాస్త నవ మోసాలయ్యాయని మాజీ మంత్రి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి దిగజారి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. ధాన్యం, పత్తి మార్కెట్ యార్డులలో దళారులు దోచుకుంటున్నారన్నారు. సాగర్ నీళ్ల సకాలంలో ఇవ్వక పోవటంతో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 500 కోట్లకు పైగా ఖర్చుపెట్టి రిషికొండని బోడి గుండు చేశారని, విజయవాడ వచ్చే సింగపూర్ ఫ్లైట్ ను కూడా వైజాగ్ తరలించారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకష్ణ, జానీ, వెంకటనారాయణ, లితీష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆడుదాం ఆంధ్ర పోటీలు

ప్రజాశక్తి - విసన్నపేట : విసన్నపేట మండలం తాతగుంట్ల గ్రామంలో ఈ రోజు ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలు సచివాలయ పరిధిలో విజయవంతంగా ముగిసినట్లు ఎంపిడిఒ ఎస్.వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సురేష్, గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థి దశ నుండే సేవా భావాన్ని అలవరచు కోవాలని , ఆవిధంగా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించి సమాజం పట్ల అవగాహన కల్పిస్తున్నా మని లిటిల్ బ్రైన్స్ పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి, ప్రిన్సిపల్ సుధ ప్రవీణ తెలిపారు. లిటిల్ బ్రైన్స్ స్కూల్ ఆధ్వర్యంలో నగరంలోని నిర్మల్ హృదయ్ భవన్, మథర్ థెరిసా శరణాలయం, శిశు భవన్‌లోని అనాథలకు, వృద్దులకు పండ్లు. కూరగాయలు, నిత్యావసర వస్తువులను విద్యార్థులు శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ మనం ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా, అనాథలు, వృద్దులు, నిరుపేదలను మరచిపోకూడదని, వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సేవ తోనే నిజమైన ఆనందం ఉంటుందని ఆవిధంగా పాఠశాల విద్యార్థులకు సేవాభావం పెంపొందించే దిశగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ పాఠశాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వద్ద నుండి వస్తు విక్రయాల ద్వారా కొంత మేర నగదు సమకూరినట్లు తెలిపారు. ఈనగదుతో పాటు పాఠశాల యాజమాన్యం కొంత కలపి అనాథలకు, వృద్దులకు దుప్పట్లు, వైద్య పరికరాలు, పండ్లు,కూరగాయలు విద్యార్థుల చేత అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంజె నాయుడు ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రముఖ ఎంజె నాయుడు హాస్పిటల్ వైద్యులు పార్శ్వగుణి సమస్యతో బాధపడుతున్న మహిళకు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. అత్యాధునిక వైద్యం సహాయంతో మహిళకు పార్శ్వగుణి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశామని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం.జె.నాయుడు పేర్కొన్నారు. సూర్యారావుపేటలోని ఎం.జె.నాయుడు హాస్పటల్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్జరీకి సంబంధించిన వివరాలను ప్రముఖ ఆర్థో స్పెషలిస్ట్ ఎం.జి నాయుడు, ఆర్తో స్పెయిన్ అండ్ స్కోలియోసిస్ సర్జన్ డాక్టర్ కె.వి.ఆర్.కిషోర్, జాయింట్ రిజర్వేషన్ అండ్ రి జనరేటివ్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ వంశీకష్ణ వెల్లడించారు. కృష్ణాజిల్లా నూజివీడు ప్రాంతానికి చెందిన కుమారి అనే 50 ఏళ్ల మహిళ నరాల బలహీనత కారణంగా నరాలన్నీ చచ్చు పడిపోవడంతో పాటు ఒకవైపుకు ఆమె శరీరం వంగిపోయిందని తెలిపారు. తమను సంప్రదించిన వెంటనే అన్ని రకాల వైద్య పరీక్షలు చేసిన పిదప పార్శ్వగుణి సమస్య అని గుర్తించినట్లు తెలిపారు. ఈ సర్జరీ కేవలం ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో మాత్రమే చేస్తారని ఖర్చు లక్షలతో కూడుకున్నదని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో తమ హాస్పిటల్‌కు చెందిన నలుగురు వైద్య బృందంతో సుమారు 6 గంటల పాటు ఆమెకు శస్త్ర చికిత్స చేసినట్లు తెలిపారు. చికిత్స జరిగిన మూడు రోజుల తర్వాత ఆమె పూర్తిగా కోల్పోవడంతో పాటు నడవగలుగుతుందని వివరించారు. అత్యాధునిక వైద్య సహాయంతో ఆ మహిళకు ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. విలేకరుల సమావేశంలో ఆర్తో స్పెయిన్ అండ్ స్కోలియోసిస్ సర్జన్ డాక్టర్ కె.వి.ఆర్.కిషోర్, జాయింట్ అండ్ రి జనరేటివ్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు

దుర్గగుడిలో వైభవంగా లక్ష్మీగణపతి హోమం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో శనివారం లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. సంకట హర చతుర్థి సందర్భంగా శనివారం ఉదయం చిన్న రాజగోపురం వద్ద ఉన్న లక్ష్మీ గణపతి స్వామి వారి మందిరం వద్ద వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ హోమం నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన యాత్రికులు హోమంను విశేషంగా తిలకించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం మహామండపం ఆరవ అంతస్తులో శనివారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 12 రోజులకు సంబంధించిన హుండీలను లెక్కించగా నగదు రూ.2,39,27,007 లు, బంగారం: 450 గ్రాములు, వెండి: 7 కేజీల 570 గ్రాములు భక్తులు హుండీల ద్వారా సమర్పించుకున్నారు. అలాగే విదేశీ కరెన్సీల ద్వారా యుఎస్‌ఏ - 9986 డాలర్లు, ఇంగ్లాండ్ - 80 పౌండ్లు, కెనడా - 5 డాలర్లు, ఆస్ట్రేలియా - 200 డాలర్లు, యూరో - 210 యూరోలు, సింగపూర్ - 24 డాలర్లు, మలేషియా- 110 రింగెట్లు, యుఏఇ - 17,000 దిర్హమ్స్, కువైట్ - 7 దినార్లు, హాంకాంగ్ - 20 డాలర్లు భక్తులు సమర్పించారు. ఆన్‌లైన్ ఈ- హుండీ ద్వారా రూ. 44,557లు ఆదాయం సమకూరింది, హుండీ లెక్కింపును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు, పాలకమండలి సభ్యులు బచ్చు మాధవీ కష్ణ, సహాయ కార్యనిర్వాహణాధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, సేవా దారులు హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

రాకేష్ పబ్లిక్ స్కూల్ కేలండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కెఎల్.రావు నగర్‌లో గల రాకేష్ పబ్లిక్ స్కూల్లో స్కూలు కేలెండర్ ఆవిష్కరణ, 22 రాష్ట్రాల సాంప్రదాయ నృత్యంను రాజభవన్‌లో గవర్నర్ సమక్షంలో ప్రదర్శించిన రాకేష్ స్కూల్‌కు చెందిన 56 మంది విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతి మీదుగా బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రాకేష్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి. రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపి చైర్మన్ హైపవర్ కమిటీ, మెడికల్ డెంటల్ నర్సింగ్, ఫిజియోథెరపి, పారా మెడికల్ కాలేజేస్‌కు చెందిన జస్టిస్ శ్యామ్ ప్రసాద్‌చే జ్యోతి ప్రజ్వలన అనంతరం, రాకేష్ పబ్లిక్ స్కూల్ వారి క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. తదనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జస్టిస్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల సంస్కృతులను అర్థం చేసుకుని ఆయా రాష్ట్రాల యొక్క సాంప్రదాయ నత్యంను రాజ్‌భవన్‌లో గవర్నర్ సమక్షంలో చేయటం అభినందనీయ మన్నారు. ప్రముఖ న్యాయవాది " పిళ్ళా రవి, మరో గౌరవ అతిథి రమేష్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులకు విద్య నందిస్తున్న రాకేష్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, డైరెక్టర్ డా.ఎన్.వి.రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముస్లిములకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం

ప్రజాశక్తి - భవానీపురం : ముస్లింలకు తీవ్ర అన్యాయం చేసిన ప్రభుత్వం ఉందంటే అది వైసిపి అని జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ ఇన్‌చార్జ్ పోతిన వెంకట మహేష్ అన్నారు. ఇంటింటికీ రాబోయే మన జనసేన, టిడిపి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శనివారం 41వ డివిజన్‌లో అధ్యక్షులు కూరాకుల సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భవానీపురంలోని మదర్సా హజ్రత్ సయ్యద్ గాలిబ్ షాహిద్ దర్గాను మహేష్ సందర్శించి అనంతరం దర్గా వద్ద నుండి పలు ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసు కున్నారు.

బ్రిడ్జి మరమ్మతులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ శివారు చందాపురం రహదారిపై గల కాజ్ వే లో (లెవెల్ బ్రిడ్జ్) మరమత్తు పనులకు నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శనివారం శంకుస్థాపన చేశారు.ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం నిర్మితమైన చందాపురం రహదారిపై గల లో లెవెల్ బ్రిడ్జి కాలానుగుణంగా , వరదల కారణంగా బ్రిడ్జి కింద మట్టి కొట్టుకుపోవడంతో పగుళ్లు కలిగి బ్రిడ్జి దెబ్బతిని ప్రమాదకర స్థాయిలో ఉండ టంతో మరమత్తు పనుల అభివద్ధి నిమిత్తం జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాద నలు పంపామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ సహకారంతో లో లెవెల్ బ్రిడ్జ్ మరమత్తు పనులకు రూ.10.48 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు.

పుస్తకావిష్కరణ

జగ్గయ్యపేట: పట్టణంలో మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో కలిసి నవరత్నాలు నవ మోసాలయ్యాయి పేరుతో పుస్తకాన్ని మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా తాతయ్య మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేసినటువంటి పాదయాత్రలో గాని, అనేక సభలు పెట్టి ఇచ్చినటువంటి వాగ్దానాలను ఎన్నికల మేనిఫెస్టో ప్రకటిస్తున్నానని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి సుభాష్, మారేపల్లి శౌరి, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె


గన్నవరంలో మాట్లాడుతున్న వై.నరసింహారావు


గుడివాడలో...


అవనిగడ్డలో...


మొవ్వలో...


పెడనలో...

ప్రజాశక్తి-కంకిపాడు : సమస్యలు పరిష్కరించాలని కంకిపాడులో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు శనివారం ఉరి పోసుకుంటూ ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులునళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ రమాదేవి సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ,విజయలక్ష్మి, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గన్నవరం** : అంగన్వాడీలను రెచ్చగొట్టే విధంగా ప్రభుత్వం ప్రకటనలు చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్వాడీలను ఆయన సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని ఒత్తిడిలో వచ్చిన తట్టుకొని నిలబడాలని అంగన్వాడీలకు సూచించారు. మీ ఉద్యమంలో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని, జగన్ ఇచ్చిన వాగ్దానాలను మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతిమ విజయం అంగన్వాడీలదే అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘం నాయకులు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-పెడన** : అంగన్వాడి కార్యకర్తలు, ఆయాల ర్యాలీ, నిరసనలతో పెడన ఒకసారిగా వేడెక్కింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చల్లపల్లి, మచిలీపట్నం, గూడూరు, బంటుమిల్లి, కుర్తి వెన్ను,గుడ్లవల్లేరు మండలాలతో పాటు గుడివాడ నుంచి కూడా నుండి కూడా అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు వేలాది సంఖ్యలు వచ్చారు. తమ న్యాయమైన కోరిక తీర్చాలని బస్టాండ్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా జోగి రమేష్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయంలో రమేష్ లేకపోవడంతో అక్కడే రోడ్డుపై మూడు గంటల పాటు బైఠాయించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రమాదేవి మాట్లాడారు. జిల్లాలో ఏకైక మంత్రి రమేష్ ఉండటంతో రెండోసారి కార్యాలయానికి వచ్చామనీ అన్నారు. తమ సమస్యలను సీఎం దశ్యం తీసుకెళ్లి సానుకూలంగా స్పందించాలని వారు డిమాండ్ చేశారు. శ్రామిక మహిళా జిల్లా అధ్యక్షురాలు పి ధనశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు గంగాధరం, కరిముల్లా. పేరు శెట్టి విశ్వనాథం, చేనేత కార్మిక జిల్లా అధ్యక్షులు వాసా గంగాధరం, కార్యదర్శి గోరు రాజు. సిఐటియు మండల కార్యదర్శి పంచల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - మొవ్వ** : పట్టు వీడం - మెట్టు దిగం అన్నట్లుగా అంగన్వాడీలు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 19 వ రోజుకు చేరింది.ఆందోళనలో భాగంగా గ్రామ సచివాలయాల వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు అంగన్వాడీల ఆందోళనకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరును విమర్శించారు. ఉద్యమం మరింత ఉదతం కాకముందే ప్రభుత్వం మేల్కొని సరైన పరిష్కారం చూపాలని, లేకుంటే భవిష్యత్ పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడిలు చేస్తున్న సమ్మెలో సిపిఎం పార్టీ నాయకులు బండి ఆదిశేషు దోనే సహదేవుడు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, ఏ నాగమణి, గాదె సుశీల, కె పాములమ్మ, కాశీ హంస, కె విజయరాణి, ఎం సుధారాణి లతోపాటు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, గుడివాడ రూరల్:** ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా వేసిన సమ్మె శిభిరంలో గుడివాడ ప్రాజెక్టు అంగన్‌వాడిలు పాల్గొని నిరసన కొనసాగించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందని గుడివాడ సిపిఎం కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి ఎద్దేవా చేశారు. శిభిరంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిలు బొత్స సత్యనారాయణ బుకాయింపుల పై పాటలు పాడి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, రమ్య, రమాదేవి, నాగమణి, ప్రమిల, గౌరి, ఐద్వా పట్టణ కార్యదర్శి రజని తదితరులు పాల్గొన్నారు.



పొర్లు దండాలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా): సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్స్ పరిష్కరించాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె శని వారానికి 11 వ రోజుకు చేరుకుంది. ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఉద్యోగులందరూ ధర్నా చౌక్‌లో పొర్లు దండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు ,ఎస్.శివ నాగరాజు లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎల్ రాజేష్ బాబు, ప్రోగ్రామింగ్ కో-ఆర్డినేటర్ ఎం.నాగార్జున, కోశాధికారి ఎం.ప్రశాంతి తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి నిధులు విడుదల

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలంలో రహదారుల నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి రూ.27లక్షలు మంజూరు అయినట్లు చల్లపల్లి మండల జడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి తెలిపారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ చల్లపల్లిలో మాట్లాడుతూ పాగోలులో రూ.3.50 లక్షలతో సీసీ రోడ్డు, లక్ష్మీపురం రెండో వార్డులో రూ.5లక్షలతో సీసీ రోడ్డు,నడకుదురు పంచాయతీ నాదెళ్లవారిపాలెంలో రూ.లక్షన్నరతో సీసీ రోడ్డు, రూ.2లక్షలతో మరో సీసీ రోడ్డు, మంగళాపురంలో రూ.5 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆముదార్లంకలో రూ.5లక్షలతో జీ.ఎస్.బీ రోడ్డు, వక్కలగడ్డలో రూ.5 లక్షలతో జీ.ఎస్.బీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు వివరించారు. ఈ నిధులతో త్వరలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

పంచాయతీరాజ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : సర్పంచ్ల సంఘాల ఆధ్వర్యంలో జనవరి 3న గుంటూరు జిల్లా తాడేపల్లి సీకే కన్వె న్షనల్ హాల్లో మధ్యాహ్నం ఒంటిగంటలకు నిర్వహిస్తున్న పంచాయతీ రాజ్ రాష్ట్ర సదస్సులో రాష్ట్రంలోని సర్పంచ్లు, ఎంపీటీసీలు రాజకీయాల కతీతంగా ఆ వారు పాల్గొని జయప్రదం చేయాలని పంచాయతీరాజ్ చాంబర్ జాతీయ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్ర సాద్ పిలుపునిచ్చారు. ఉయ్యూరులోని ఆయన నివాసం లో సంర్పంచ్ల సంఘ నాయ కులతో కలసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ సదస్సుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధి గా హాజరువుతున్నట్టు తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి సర్పంచ్లు, ఎంపీటీసీలను ఉత్సవ విగ్రహాల్లా మార్చిం దని ఆందోళన వ్యక్తంచేశారు. దీంతో రాష్ట్రంలోని 12,918 గ్రామాల్లో ఉన్న 3కోట్ల 50 లక్ష లమంది గ్రామీణ ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగు తుందన్నారు. సర్పంచ్ల సంఘం ఉమ్మడి కష్ణాజిల్లా అధ్యక్షుడు గోలి వసంతకుమార్, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ పంచకర్ల సురేశ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్పనేని రవిప్రసాద్ పాల్గొన్నారు.



జాతీయస్థాయి పోటీలకు విజయ్ ఎంపిక


విజయ్‌ని అభినందిస్తున్న దుర్గాభవాని

ప్రజాశక్తి-గన్నవరం : ఢిల్లీలో జనవరి 10నుండి జరిగే 67వ జాతీయ తాన్గట మార్షల్ ఆర్ట్స్ పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల 8 వ తరగతి విద్యార్థి దేవరకొండ విజయ్ ఎంపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డ రావీంద్ర భవాని శనివారం పత్రికలకు తెలిపారు. ఈ నెల 27,28 తేదీలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల తాన్గట పోటీలకు కష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన విజయ్ అసమాన క్రీడానైపుణ్యం ప్రదర్శించి పసిడి పతకం కైవసం చేసుకున్నట్లు రవీంద్ర భవాని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విజయ్ ను ఈ విద్యార్థి ని ప్రోత్స హించిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, మీరా సాహెబ్ ను పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో రవీంద్ర భవాని మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.కాగా విజయ్ ఢిల్లీ జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తాడని నాగరాజు తెలిపారు.

హాస్టల్ విద్యార్థులకు దిండ్లు పంపిణీ



ప్రజాశక్తి-గన్నవరం : సంక్షేమ సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వంతోపాటు దాతలు కూడా సహకారం అందించాలని రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షులు విజయ భూషణ్ కుమార్ అన్నారు. చిన్నవటపల్లి పుణ్యాచారిటిష్ వద్ధాశ్రమ నందు శనివారం గన్నవరంలోని మూడు సాంఘిక సంక్షేమ వసతి గహాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం ఆధ్వర్యంలో 270 మంది విద్యార్థులకు దిండ్లు, కవర్లు అందజేశారు. ఈ సందర్భంగా విజయ భూషణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇప్పటికే చాపలు, దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు విస్తతంగా చేస్తున్నట్లు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం కార్యదర్శి నర్రా సీతారామారావు, చింతపల్లి సీతారామయ్య, గన్నె వెంకట్రావు, టి ఎస్ ఆర్ కె ప్రసాద్, రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె


ఉయ్యూరులో...


తాడిగడపలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఉయ్యూరు నగర పంచాయతీ కార్యాలయం ఎదుట నగర పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె ఐదవ రోజుకు చేరింది. మున్సిపల్ కార్మికుల సమస్యలు డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బోరా సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సమ్మె కు సంఘీభావం తెలిపారు. **పామర్రు** :వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ కార్మికులు పోరంకి వీధిలో ప్రదర్శన చేశారు. సమ్మెకు మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ టిడిపి పార్టీ అధ్యక్షులు అనుమొలు ప్రభాకర్, జనసేనపార్టీ పెనమలూరు నియోజకవర్గం సమన్వయ కర్త ముప్పార రాజవైయస్సార్ తాడిగడప జనసేన పార్టీ అధ్యక్షులు ా,, తాతపూడి గణేష మద్దతు తెలిపారు. అలాగే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కష్ణా జిల్లా సిఐటియు కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. టిడిపి పార్టీ నాయకులు అంగిరేకుల మురళి, ఆచ్చాడా చంటి, వేమూరి ప్రసాద్, గోడ శ్రీను, జనసేన పార్టీ నాయకులు తిరుమల సుధీర్, జనసేన వడ్డే జీవ, పెనమలూరు మండల సిఐటి యు నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప మున్సిపాలిటి సిఐటియు అధ్యక్షురాలు వై సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కార్యదర్శి మధిర ఏడుకొండలరావు,కార్మికులు పాల్గొన్నారు.

వందల కోట్లతో విజయవాడ అభివృద్ధి

మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ దినకర్



ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గడిచిన ఏడాది (2023) కాలంలో అభివృద్ధి-సంక్షేమం ప్రణాళికా బద్ధంగా జరిగినట్లు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో గడిచిన ఏడాది కాలంలో విఎంసి పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వారు వివరించారు. ముందుగా మేయర్, కమిషనర్ నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరానికి చెందిన ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారుల సహకారం, ప్రభుత్వం అందదండలతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందన్నారు. నగరంలోని మూడు నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు కొన్ని పూర్తి కాగా, మరికొన్ని ఇంకా జరుగుతున్నాయని అన్నారు. వందల కోట్ల విలువ చేసే వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో పాటు అదే స్థాయిలో సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు చేయడం జరిగిందన్నారు. రహదారులు, డ్రైన్లు, మంచినీటి సరఫరా, కొండ ప్రాంతాల అభివృద్ధి, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, అలాగే పార్కులు, సచివాలయ భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. మన బడి-నాడు నేడు, విఎంసి సాధారణ నిధుల నుంచి చెట్లు వ్యర్థాలు, సిల్ట్‌ను రవాణా చేయడానికి యంత్రాల కొనుగోలు చేశామన్నారు.ఘన వ్యర్థాల నిర్వహణ కోసం అజిత్‌సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో వెహికల్ డిపో, శానిటరీ విభాగానకు సంబంధించి కార్యాలయ భవనాన్ని విఎంసి జనరల్ ఫండ్‌తో రూ.49.54 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు.అ మృత్ పథకం కింద నీటి సరఫరా, యుజిడి పనులు చేపట్టడం జరిగిందన్నారు. లైటింగ్ వ్యవస్థ మెరుగుపరచడం జరిగిందన్నారు. బెంజి సర్కిల్ సెంటర్‌లో లక్షలాది రూపాయలతో పెద్ద ఎత్తున వ్యయం చేసి మహిళలక పింక్ టాయ్‌లెట్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. స్ట్రీట్ స్కేపింగ్, వాటర్ పౌంటైన్‌లు ఏర్పాటు చేశామన్నారు. నగర సుందరీకరణకు, కాలువల క్లీనింగ్ చేపట్టామన్నారు. పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించామన్నారు. విమానాశ్రయ కారిడార్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ: న్యాయమైన గ్రామ పంచాయతీ కార్మికుల కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు, క్లాప్ మిత్రాలు శనివారం ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఏపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణాన్ని అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు క్లాప్ మిత్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. కనీస వేతనం రూ.10 వేలు చెల్లించాలని ఉన్నా అనేక పంచాయతీల్లో చెల్లించడం లేదన్నారు. పియఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని సర్క్యులర్ ఉన్నప్పటికీ అమలు చేయడం లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డివి కృష్ణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబూరావు, సిఐటియు నగర నాయకులు డి కాశీనాథ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జ్యోతిబస్, సిఐటియు జిల్లా నాయకులు ఎ.కమల సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పాత్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.కళ్యాణ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.భూషణం, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుబ్బారావు, ప్రశాంతి, అయ్యప్ప, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కెడిసిసి డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నగరంలోని బ్యాంకు బోర్డు మీటింగ్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా కెడిసిసి బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి, బ్యాంకు డైరెక్టర్లు కొమ్మినేని రవి శంకర్, గడిదేశి పెద వెంకయ్య, గుమ్మడపు రవీంద్రరాణా, భూక్యా రాణి, వెంకట కృష్ణారావులు, పటమట సుజాత డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఇవో శ్యామ్ మనోహర్, జనరల్ మేనేజర్ బి.ఎల్. చంద్రశేఖర్, జనరల్ మేనేజర్ ఎస్.రంగబాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసులు,చీఫ్ మేనేజర్ ఆర్.రాంబాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.జె.ఎస్.ప్రభాకర్ పాల్గొన్నారు.



ఎనిమిది మంది గిరిజనులకు పట్టాలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: అటవీ హక్కుల చట్ట నిబంధనలను పరిశీలించి ఎనిమిది మంది గిరిజనులకు 11.44 ఎకరాలకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద పట్టాలు మంజూరు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ ఆమోదించడం జరిగిందని కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు చెప్పారు. రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట గ్రామానికి చెందిన ఎనిమిది మంది గిరిజన లబ్ధిదారులు సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించిన అప్పీలును శనివారం రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్ (ఆర్ఓఎఫ్ఆర్) యాక్ట్ జిల్లా స్థాయి కమిటీ చైర్మన్ ఢిల్లీరావు నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ, గిరిజన సంక్షేమ, అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎనిమిది మంది లంబాడా తెగ గిరిజనులు గత 20 సంవత్సరాలుగా 11.44 ఎకరాల విస్తీర్ణంలో మామిడి తోట సాగు చేసుకుంటున్నామని, ఆ భూములకు సంబంధించి ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలు మంజూరు చేయాలని అప్పీల్ చేసుకోవడం జరిగిందన్నారు. దీనిని పరిశీలించి లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలను మంజూరు చేయాలని కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. సమావేశంలో డిఆర్‌వో ఎస్.వి.నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమ అధికారి యం రుక్మాంగదయ్య, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జె.నరసింహారావు పాల్గొన్నారు.





యాజమాన్యం, సిబ్బందిపై ఉందన్నారు. సమాజాభివృద్ధి

ప్రజాశక్తి కేలండర్, డైరీ ఆవిష్కరణ

పత్రికను మరింత విస్తరించాలి : తులసీరావు

ప్రజాశక్తి-విజయవాడ: నేటి మతోన్మాద బిజెపి ప్రభుత్వం కాలంలో అన్ని రంగాలు, వ్యవస్థలు నిర్వీర్యం అవుతూ, రాజ్యాంగమే ప్రమాదంలో పడిన తరుణంలో ఉద్యమాలకు చోదకశక్తిగా ఉపయోగపడుతున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంబివికె బాధ్యులు, సిపిఎం సీనియర్ సభ్యులు బిఆర్ తులసీరావు అన్నారు. స్థానిక ఎంబివికెలో ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా ప్రజాశక్తి కేలండర్‌ను బిఆర్ తులసీరావు ఆవిష్కరించగా, జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాశక్తి కన్వీనర్ ఎంబి నాథన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తులసీరావు మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక, ప్రజా సమస్యలను ఎత్తి చూపుతూ, వాటి పరిష్కారానికి మార్గం చూపే ప్రజాశక్తి పత్రిక అన్ని తరగతుల, వర్గాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాశక్తి కోసం పని చేసే పత్రిక ప్రజాశక్తి అని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీఫ్ జనరల్ మేనేజర్ (సిజిఎం) వై అచ్యుతరావు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులు, పాఠకుల అభిరుచులకనుగుణంగా పత్రికను తీసుకెళ్లాలని అన్నారు. ఈ క్రమంలో ఉద్యోగులు, సిబ్బంది తమ కర్తవ్యాలను మరింత నిర్వర్తించాల్సి ఉందన్నారు. శివరామకృష్ణ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వనరులను సమకూర్చుకుంటూ స్వతంత్రంగా పత్రికను అన్ని వర్గాల ప్రజల వద్దకు విస్తరించాల్సిన ఉందన్నారు. కార్పొరేట్ వర్గం చేతుల్లోకి నేడు మీడియా ఉందని, కానీ కార్మిక, కర్షకుల పక్షాన నిఖరంగా నిలబడి రాసే పత్రిక ప్రజాశక్తిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు సిహెచ్ కృష్ణప్రసాద్, డిఎస్ఆర్‌వి ప్రసాద్, డి యోహాన్, సిహెచ్ శ్రీకాంత్, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

మొదటిపేజీ తరువాయి

విద్యార్థిని చితకబాదిన టీచర్

సరైనది కాదని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అయితే పాఠశాల యాజమాన్యం సరైన వివరణ తల్లిదండ్రులకు ఇవ్వకపోవడంతో తల్లిదండ్రులు పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో పటమట పోలీసులు సమీప పాఠశాలకు వెళ్లి పరిశీలించి ప్రిన్సిపాల్ వద్ద నుండి వివరాలను అడిగితెలుసుకున్నారు. వెంటనే విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడుపై కేసు నమోదు చేసినట్లు పటమట సిఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు.

స్కూల్‌కు షోకాజ్ నోటీసులు

కరెన్సీనగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్ ఉపాధ్యాయుడు విద్యార్థిని తీవ్రంగా కొట్టడం సరైనది కాదని దీనిపై పాఠశాలకు షోకాజ్ నోటీసు అందించినట్లు ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి. రేణుక ప్రజాశక్తికి తెలిపారు. దీనిపై విచారించి తమకు నివేదిక అందించాల్సిందిగా పాఠశాల యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు. అలాగే ఉపాధ్యాయుడిని తక్షణమే తొలగించాల్సిందిగా యాజమాన్యానికి తెలియచేశామని వారు ఉపాధ్యాయుడిని విధుల నుండి తొలగిస్తున్నట్లు తమకు నివేదిక ఇచ్చారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించినట్లు తెలిపారు.

ఫైనల్స్‌కు సౌత్ జోన్ టెన్నిస్ టోర్నీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్ర లయోల కళాశాలలోని టెన్నిస్ అకాడమీలో జరుగుతున్న దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ ఫైనల్స్ కు చేరుకుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయం జట్లు ఫైనల్స్ కు అర్హత సాధించాయి. శనివారంతో సౌత్ జోన్ టెన్నిస్ పురుషుల టోర్నీ ముగియాల్సి ఉన్నప్పటికీ సెమీ ఫైనల్స్ హోరాహోరీగా జరగడంతో ఫైనల్ మ్యాచ్ ను నిర్వాహకులు ఆదివారంకు వాయిదా వేశారు. సౌత్ జోన్ నుండి ఆంధ్ర, ఎస్.ఆర్.ఎమ్, భారతీయార్, కె.ఎల్.డీమ్డ్ విశ్వవిద్యాలయం అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్‌కు అర్హత సాధించాయి.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ పల్లిపాలెం గ్రామానికి చెందిన పాములు ఈనెల 27న రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వైఎస్ఆర్ బీమా తరుపున ఆ వ్యక్తికి రూ 5 లక్షల బీమా సొమ్ము మంజూరు కాగా తక్షణ సహాయం నిమిత్తం రూ పదివేల రూపాయ లను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ చేతుల మీదుగా శివ పాములు కుమార్తె రషితకు అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చే శ్వరరావు, గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గాజుల జై గోపాల్, గ్రామ సచివాలయ కన్వీనర్ చెన్ను వాసు పాల్గొన్నారు



కేలండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బుష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 వ సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ పి రాజబాబు చేతుల మీదుగా శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి రాము, తోట వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు సురేష్ నాయక్, జి శ్రీనివాసరావు ,పవన్, రామారావు, ఎండి సలీం, సిహెచ్ సత్యనారాయణ, సూరిబాబు, మహేష్, పాల భాస్కర్, లోకేష్ కోటేశ్వరరావు ,బ్రహ్మానందం, బాబు ,ఎస్ రాంబాబు, ఎం బాలాజీ, సాయిరాం నాయక్ ,సముద్రేశ్వరరావు, వనజాక్షి, లోకేష్ ,లు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : మహిళాశక్తితో సాధికారికత,యువగళంతో ఉపాధి, ఉద్యోగాల కల్పన చేయడంతో పాటు రాష్ట్రాభివద్ధి చేయగల సత్తా టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర సాగునీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకష్ణ అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం, సింగన్నగూడెం గ్రామాలలో టీడీపీ గన్నవరం ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు క్రైస్తవ సోదరీమణలకు అందజేసిన చీరలు, కానుకను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షుడు మొవ్వా వేణుగోపాల్, కసుకుర్తి అర్జునరావు, పలగాని వీరాంజనేయులు, బత్తిన గంగాధరరావు పాల్గొన్నారు.

కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలి : టిడిపి



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కార్యకర్తలంతా సంఘటితంగా కష్టించి తెలుగుదేశం పార్టీ విజయానికి కషి చేయాలని గుడివాడ నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి అధ్యక్షతన శనివారం రాత్రి జరిగిన మండలం పార్టీ సమావేశంలో రాము మాట్లాడుతూ టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్ గ్యారెంటీ ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని కోరారు. జనవరి మూడో తేదీ నుండి అంగలూరు గ్రామం నుండి ప్రారంభిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గుడివాడ నియోజవర్గం టిడిపి పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. రాము సమక్షంలో టిడిపి పార్టీలో సుమారు 100 మంది విన్నకోట, చింతలగుంట, కట్టవానిచెరువు, చంద్రాల, లంకాదొడ్డి, మామిడికోళ్ళ, డోకిపర్రు, అంగలూరు, పెంజెంద్రా, చిత్రం, కూచికాయలపూడి, గుడ్లవల్లేరు గ్రామాల నుండి చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, మండల నాయకులు తూము పద్మావతి, జంగం మోహన్ రావు, పామర్తి కన్య భాస్కర్ రావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తి పెంపుదలకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో అమూల్ పాల కేంద్రాలను నెలకొల్పుటకు, పాల ఉత్పత్తి పెంచుటకు ముమ్మరంగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్ తో కలసి జగనన్న పాలవెల్లువ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశలో ప్రయోగాత్మకంగా బాపులపాడు మండలంలో 16 అమూల్ పాల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో 10 కేంద్రాలు చురుగ్గా పనిచేస్తున్నప్పటికీ 6 కేంద్రాలు సరిగా పనిచేయడం లేదన్నారు. బాధ్యులైన అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆ పాల కేంద్రాలు సరిగా పనిచేసేటట్లు, పాల ఉత్పత్తి పెరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డి ఆర్ డి ఏ పి డి పిఎస్ఆర్ ప్రసాదు, డిసిఓ పనికుమార్ జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాస రావు, ఏపీ డైరీ డెవలప్మెంట్ డిడి వెంకట సిద్దులు, మేనేజర్ ధీరజ్, పశువైద్యులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

బౌద్ధ స్థూపం, మ్యూజియం సందర్శన

ప్రజాశక్తి ఘంటసాల : ప్రజాగాయకుడు , కవి , తెలంగాణా శాసనమండలి సభ్యుడు గోరేటి వెంకన్న శనివారం ఘంటసాల బౌద్ధ స్తూపం మ్యూజియం సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు బుద్ధ భగవాన్ పవిత్ర హస్తికలతో నిర్మించిన బౌద్ధ స్తూపం దర్శించడం మహా భాగ్యం అని అన్నారు. బౌద్ధ మ్యూజియం లోని అన్ని చారిత్రక శిల్పాలు వాటి పూర్వ చరిత్ర తెలుసు కొని ఒకనాటి పురం ఈ ఘంటసాల అని కొనియాడారు. అనంతరం భోధి వక్షము కింద కూర్చొని ఈ ప్రాంత విశేషాలు తెలుసుకొన్నారు. శాసన సభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ శాలువాతో సత్కరించి ఘంటసాల గ్రామ పురాతన చిహ్నాలు చిత్రపటం అందించారు. ఈ ఘంటసాల చరిత్ర గురించి కష్ణాజిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి రామకష్ణ వివరించారు. కష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు మండలి రాజా, బండి పరాత్పరరావు , మ్యూజియం గణేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి :** తెలంగాణ ఎమ్మెల్సీ ప్రజాకవి గోరేటి వెంకన్న శనివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు విశేష పూజలు జరిపి శేష వస్త్రంతో సత్కరించారు కష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట రామ్, తెలుగుదేశం నాయకులు రావి నాగేశ్వరరావు, నడకుదుటి జనార్దన్ రావు వెంట ఉన్నారు

పుస్తక పఠనంతో విజ్ఞానం

ప్రజాశక్తి-చల్లపల్లి : పుస్తక పఠనం అలవర్చుకోవడం ద్వారా సమాచార నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని (కమ్యూనికేషన్ స్కిల్స్) ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరుగుతున్న 34 వ పుస్తక మహోత్సవ కార్యక్రమానికి హాజరై వివిధ స్టాల్స్ లో ఉన్న పుస్తకాలను పరిశీలించి కొనుగోలు చేసినట్లు తెలిపారు. పుస్తక పఠనం ద్వారా ఒత్తిడి తగ్గి మానసిక విశ్రాంతి లభిస్తుందన్నారు. వివిధ రంగాలలో సజనాత్మకతా సామర్థ్యాలు పెంచుకోవచ్చన్నారు. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి పుస్తక పఠనం సహకరిస్తుందన్నారు. ఈ సందర్భంగా పుస్తక మహోత్సవ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మచిలీపట్నంలో...



గన్నవరంలో...

ప్రజాశక్తి...గన్నవరం : విద్యార్థులకు చదువు, పోరాటం రెండు కళ్ళు వంటివని ఎస్ఎఫ్ఐ గన్నవరం డివిజన్ కార్యదర్శి సంతోష్ అన్నారు. నావాజి గూడెంలో శనివారం ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటం చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పక్కన పెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హాజరయ్యారు. **ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ :** ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శనివారం మచిలీపట్నం లోని స్థానిక కాలేజీలలో ఎస్ఎఫ్ఐ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పట్టణ కార్యదర్శి చిల్లర రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు కీర్తి విద్యార్థినీలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడివాడ పట్నంలోని స్థానిక ఏ జీకే, ఎస్పిఎస్, రిషి ఒకేషనల్ కాలేజ్, బిఎస్ఎన్ పాఠశాలలు, కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ కార్యదర్శి ఎస్ సమీర్, జే అవినాష్, జోజి బాబు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



గుడివాడలో...

ముగిసిన 'ఆన్ ది జాబ్ ట్రైనింగ్'

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల వత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు గత నెల 22వ తారీఖున ప్రారంభమైన "ఆన్ ది జాబ్ ట్రైనింగ్" శనివారంతో ముగిసింది. మొవ్వలోనే గల ప్రభుత్వ కార్యాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను సంబంధిత విభాగపు అధ్యాపకులతో కలిసి ఆ కళాశాల ప్రిన్సిపాల్ కెపివిఎస్‌వి ప్రసాద శాస్త్రి పరిశీలించి అధికారుల ద్వారా విద్యార్థులు పొందిన శిక్షణ వివరాలను సేకరించారు. ఇంటర్మీడి యట్ రెండు సంవత్సరాల అకౌంటింగ్ మరియుటాక్సేషన్(ఏ అండ్ టి) విభాగంలోని 41 మందివిద్యార్థులు ఎండిఓ కార్యా లయం, కోపరేటివ్ సొసైటీ కార్యాలయంలో శిక్షణ పొందారు. అలాగే ఆఫీస్ అసిస్టెంట్ షిప్ (ఓ .ఏ .ఎస్) విభాగంలోని 34 మంది విద్యార్థులు సబ్ ట్రెజరీ కార్యాలయంలో, ఐసిడి. ఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శిక్షణ పొందారు. అధ్యాపకులు కే రంగనాయకులు, బి గౌరమ్మ, ఏ వాసు బాబు, ఎం ఆనందరావు, సిహెచ్ ఆనంద్, ఆర్ విజయ బేరిలుపాల్గొన్నారు.

'నవమోసాల' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రజలకు నవరత్నాలు ఇస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత నవ మోసాలకు పాల్పడుతున్నాడని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రావు విమర్శించారు. శనివారం అవనిగడ్డ టిడిపి కార్యాలయం వద్ద జగన్మోహన్ రెడ్డి 85 శాతం అమలకు నోచుకోని హామీల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో 85 శాతం వరకు అమలుకు నోచుకోలేదని, నవరత్నాలన్నీ నవమోసాలుగా మారాయని ఆరోపించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్య క్షులు యాసం చిట్టిబాబు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పార్టీ నాయకులు బండే రాఘవ పాల్గొన్నారు

లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామంలో శనివారం 2 సొసైటీలలో 105.93 ఎకరాల భూమిని 121 మంది లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని లంక భూములన్నీ 'సి'క్లాస్ లంక భూముల కిందకు వస్తాయన్నారు. ఇప్పుడు 'సి' కేటగిరీ కిందకు వచ్చే లంక భూముల సాగుదారులకు కూడా ప్రభుత్వం కౌలు పట్టా జారీకి వెసులుబాటు కల్పించిందన్నారు. దీనివల్ల వ్యవసాయ రుణాలు, రైతులకు అందే ఇతర ప్రభుత్వ పథకాలన్నీ పొందొచ్చన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం వచ్చాక సిఎం జగనన్న నాయకత్వంలో లంక భూములను సాగు చేస్తున్న రైతుల సమస్యపై ప్రత్యేక దష్టి సారించిందన్నారు. వీటికి హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చేందుకు వీలుగా లంక భూముల అసైన్డ్ నిబంధనలు సవరించిందన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో లంక భూములను సాగు చేసుకుంటున్న రైతుల కష్టాలకు పరిష్కారం చూపి, దశాబ్దాల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వారికి కతజ్ఞతలు తెలిపారు. మండల ఎంపీపీ పాలడుగు. జ్యోత్స్న దుర్గాప్రసాద్ దుర్గాప్రసాద్, జెడ్ పిటిసీ శ్రీదేవి రాంబాబు, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ బండి. నాగమణి వెంకటరావు, గ్రామ సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి హోమం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్దశి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య జరిగిన హెూమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో కలిసి దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు హెూమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోకకళ్యాణార్థం మరియు మానవాళి హితం కోరుతూ లక్ష్మీ గణపతి హెూమ పూజలు నిర్వహిస్తున్నామని వేద పండితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో, భక్తులు

విజేతలకు పురస్కారాలు



పురస్కారాలందుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: విజయవాడలోని ప్లానింగ్ ఆర్కిటెక్చర్‌లో భారతీయ విజ్ఞాన మండలి కౌశల్ 2023 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారాలను శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు. ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు విజ్ఞానశాస్త్రంపై శ్రీకౌశల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో క్విజ్, పోస్టర్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులతో పాటు 'విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయుల కృషి' అనే అంశంపై పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు..

మహిళల ఆర్థికాభివృద్ధికి రుణాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళా సాధికారత కోసం పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ తరపున కోట్లాది రూపాయలు రుణాలు ఇచ్చి వారి ఆర్థిక అభివద్ధి కోసం కృషి చేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ ఆలమండ ఎల్లారావు పేర్కొన్నారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఉద్దేశించి సొసైటీ చైర్మన్ ఎల్లారావు మాట్లాడుతూ విజయవాడ సీతారాంపురంలో 2013లో చుక్కపల్లి అరుణ్ కుమార్ సహకారంతో ఈ సంస్థ ఆవిర్భావం జరిగిందన్నారు. 60 లక్షల పెట్టుబడితో మూడు ఉద్యోగులతో ప్రారంభమై 10 సంవత్సరాల ప్రయాణంలో 128 కోట్ల డిపాజిట్లు 221 ఉద్యోగస్తులతో ఈ స్థాయికి ఎదిగిందన్నారు.

శ్రీరామ్ స్కూల్ విద్యార్థికి 'నంది' అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహి స్తున్న నంది నాటక ఉత్సవంలో తమ విద్యార్థి నంది అవార్డును అందు కోవడం ఆనంద దాయకమని శ్రీరామ్ పాఠశాల హెడ్‌మాస్టర్, కరస్పాండెంట్ బోని సురేష్ కుమార్ అన్నారు. నగరంలోని స్కూల్ ఆవరణలో శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంటూరులో నంది నాటకోత్సవాన్ని నిర్వహించటం తెలిసిందే. ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కష్ణ మురళి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులు నాటకానికి సంబంధించి ముఖ్యమంత్రి సంతకం చేసిన సర్టిఫికెట్లు అందజేశారు. విజయవాడ శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ఉత్తమ బాల కళాకారుడు ఎల్వే హేమంత్ కుమార్ నంది అవార్డును కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీరామ్ హైస్కూల్‌కి రూ.25వేలు, జ్ఞాపికను ప్రిన్సిపాల్ సురేష్ కుమార్‌కి పోసాని కృష్ణ మురళీ అందజేశారు. ఆ విద్యార్థికి 12500 నగదు బహుమతిని పోసాని అందజేశారన్నారు. నాటికలోని 26 మంది విద్యార్థులను, నాటిక రచన చేసిన కృష్ణ, దర్శకత్వం చేసిన పి.సాయి శంకర్, సహాయ సహకారాలు అందించిన జగదీశ్వరీ మిస్, సుబ్రహ్మణ్య శ్రీనివాస్, తల్లితండ్రులను బోని సురేష్ కుమార్ అభినందించారు. **వన్‌టౌన్ :** క్రాంతి హై స్కూల్ విద్యార్థుల ప్రదర్శన 26న ప్రదర్శించగా నంది నాటకోత్సవాలకు ఎన్నికైంది. ప్రోత్సాహక పారితోషికంగా రూ.25 వేలు అందజేశారు. ఈ నాటికలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన కొడుకు పాత్రధారి రేపాని సంజయ్‌కు ఉత్తమ నటుడి అవార్డుతో పాటు నంది రూ. 12,500 చెక్కు బహూకరించారు. ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ టెలివిజన్, నాటక రంగ అభివద్ధి సంస్థ డైరెక్టర్ శ్రీ పోసాని కష్ణమురళి చేతుల మీదుగా అందుకున్నారు. 'తదాబాల్యం'. పిల్లలను చేయొద్దంటారు పెద్దలు అవే పనులు చేస్తూ ఉంటారు 'చెప్పేది ఒకటి చేసేది ఒకటి పెద్దల తీరంతా గందరగోళం' అనే టైటిల్‌తో ఈ నాటిక నడుస్తుంది. నాటిక దర్శకుడు, రచయిత కవి పిఎన్ఎమ్, నాటిక ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ వెనిగళ్ళ మురళీమోహన్‌అభినందించారు.


అవార్డు అందుకుంటున్న శ్రీరామ్, క్రాంతి హైస్కూల్ విద్యార్థులు

పుస్తక ప్రదర్శన కళకళ

ఆకట్టుకుంటున్న జన విజ్ఞాన వేదిక స్టాల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 34వ పుస్తక మహెూత్సవ్‌లో శనివారం విద్యార్థులు, కళాశాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నచ్చిన పుస్తకాలు ఎన్నో ఉండటంతో విద్యార్థులు పుస్తక మహోత్సవ్‌లోని ప్రతి స్టాల్‌ను సందర్శించి వారికి కావాల్సినవి కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా జనరల్ నాలెడ్జి పుస్తకాలతో పాటు డిక్షనరీలు, చిన్న పిల్లలకు సంబంధించి కామిక్ పుస్తకాలు కథలు పుస్తకాలు ఎక్కువ మంది ఇష్టపడుతున్నారు. పుస్తక మహోత్సవ్‌లో ఈసారి దేశంలోని ప్రముఖ ప్రచురణ సంస్థలు పాల్గొన్నాయి. పుస్తకాలతో పాటు చిన్నారులకు సంబంధించి లెర్నింగ్ ఐటెమ్స్, కూడా ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. వీటితో పాటు సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో విద్య ఆవశ్యకతను తెలియచేసేలా ఏర్పాటుచేసిన స్టాల్‌ను ఎక్కువ మంది సందర్శిస్తున్నారు.

సైన్సు పట్ల అవగాహన....

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలను విడనాడండి సమాజం అంతా సైన్సు పైనే ఆధారపడి ఉందని తెలియచేసే క్రమంలో వివిధ కార్యక్రమాలను పుస్తక మహోత్సవ్‌లో ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా సీసా పెంకులపై నడవడం, మేకులపై నుంచోవడం వంటి వాటిని ప్రదర్శనగా ఏర్పాటుచేసి సందర్శకుల చేత స్వయంగా ప్రాక్టికల్‌గా నడిపిస్తున్నారు. ఇదంతా కేవలం మహిమలు, మాయలు కాదని సైన్సు అని తెలియచేస్తున్నారు. శాసన మండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు శనివారం పుస్తక మహోత్సవ్‌ను సందర్శించారు. ఈసందర్భంగా వివిధ స్టాల్స్‌లో ఏర్పాటుచేసిన పుస్తకాలను పరిశీలించారు. విజయవాడ పుస్తక మహోత్సవ్‌లో అన్ని రకాలైన పుస్తకాలు లభ్యమవుతున్నాయని విద్యార్థులు, యువత, ఉద్యోగస్తులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారు ప్రతి ఒక్కరూ తమకు కావాల్సిన పుస్తకాలు కొనుగోలు చేసే విధంగా పుస్తక మహోత్సవ్ నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు.


సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

'జనాభా సంఖ్య- అపోహలు - భారత రాజకీయాలు' పుస్తకావిష్కరణ



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జనాభా పెరుగుదల నిష్పత్తులపై అపోహలు రాజకీయ కల్పి తలేనని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవంలో మూడో రోజు శనివారం 'జనాభా సంఖ్య- అపోహలు - భారత రాజకీయాలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. భారత మాజీ ప్రధాన ఎన్నికల అధికారి ఎస్.వై ఖురేసి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ జనాభా నియంత్రణ విషయంలో మతాల ప్రభావం కన్నా, అక్షరాస్యత, ఆర్థిక స్థితి, స్థానిక సంస్కృతుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని శాస్త్రీయ అధ్యయనంలో నిరూపితమైందన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ దేశంలో అన్ని సామాజికవర్గాలకంటే ముస్లిం ఆర్థిక పరిస్థితి చాలా తక్కువగా ఉందని సచార్ కమిటీ తదితర అధికారిక అధ్యయనాలలో వెల్లడైందన్నారు. కనుక అనవసర అపోహలతో ప్రజల మధ్య అంతరాలు పెంచుకోవడం అనవసరం అన్నారు. సిపిఐ జాతీయ నాయకులు కె.నారాయణ, మాజీ శాసన సభ్యులు, విశాలాంధ్ర సంపాదకమండలి అధ్యక్షులు కె.రామకృష్ణ మాట్లాడుతూ ఎన్ని శాస్త్రీయ అధ్యయనాలు వాస్తవాలను తెలుపుతూ మైనారిటీల పట్ల ప్రభుత్వాల వైఖరి మారడం లేదన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి పాలకమండలి అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, విశాలాంధ్ర విజ్ఞాన సమితి పాలకమండలి కార్యదర్శి, శాసనమండలి సభ్యులు జెల్లి విల్సన్, మక్బూల్ అహ్మద్ నక్వీ, తదితరులు పాల్గొన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మేనేజరు మనోహర్ నాయుడు వందన సమర్పణ చేశారు.



గాంధీ స్మారక నిధి స్టాళ్ల ప్రారంభం


ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సమాజంలోని వివిధ వర్గాల మధ్యా అనుమానాలూ, అపార్థాలూ, విద్వేషాలూ పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ఆధునిక తరానికి గాంధీని సరైన కోణంలో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ శాసన సభాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం మూడో రోజు శనివారం ఆయన ప్రాంగణంలో రాష్ట్ర గాంధీ స్మారక నిధి నిర్వహిస్తున్న స్టాళ్లను ప్రారంభించారు. గాంధీ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదనీ, సామాజిక, ఆర్థిక విప్లవకారుడని ఆయన వివరించారు. గాంధీ స్మారకనిధి స్థాపించి 75యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిధి కార్యదర్శి వై. రామచంద్రరావు తెలిపారు. పుస్తక మహెూత్సవంలోని గాంధీ స్మారకనిధి స్టాళ్లల్లో బాలలు చరఖా వడకడం నేర్పుతామనీ, గాంధీకి సంబంధించిన వివిధ పుస్తకాలు ఉచితంగా చదువుకొనే అవకాశం కల్పించామనీ సంయుక్త కార్యదర్శి రావి శారద తెలిపారు. స్టాల్‌లో గాంధీకి సంబంధిచిన వస్తువులు, చిత్రాల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ హైకోర్టు జడ్జి కె.జి.శంకర్, నిధి సభ్యురాలు జి.రశ్మి, పుస్తకమహోత్సవ సంఘం అధ్యక్షులు మనోహర్ నాయుడు, ఎమెస్కో విజయకుమార్, బెల్లపు బాబ్జీ, కపాకరరావు, గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు...

34వ పుస్తక మహోత్సవం నాలుగో రోజు ఆదివారం జరిగే కార్యక్రమాలు
కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదిక
సాయంత్రం 5గం- 5:30 : జూలూరు గౌరీశంకర్ ఆత్మకథ - జూలూరుపథం ఆవిష్కరణ పరిచయం.
సాయంత్రం 5:30- 6 గంటల వరకు పతంజలి శాస్త్రి అభినందన సభ
సాయంత్రం 6:00 : కీ.శే. కాళీపట్నం రామారావు శతజయంతి సభ (అట్టాడ అప్పలనాయుడు, వాడ్రేవు చిన వీరభద్రుడు, వివిన మూర్తి తదితరులు పాల్గొంటారు.
శ్రీ రమణ ప్రతిభావేదిక మీద సాయంత్రం 4గం నుంచి 7గం వరకూ పిల్లలకు ఇచ్చిన అంశంపై కథ రాసే పోటీ నిర్వహిస్తారు.

టివి ప్రకటనలు, భాషా సంస్కృతుల పరిశీలన పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : డిజిటల్ మీడియా సామాన్య మానవుల నిత్యజీవితంలో కీలకపాత్ర పోషిస్తున్న ఈ రోజుల్లో వినియోగదారులు ప్రకటనలలోని అంతరాలను, మన మనసులపై వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.కె.హేమచంద్రారెడ్డి చెప్పారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం మూడోరోజు శనివారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై డాక్టర్ వేంపల్లె షరీఫ్ పరిశోధనాగ్రంథం 'టీవీ ప్రకటనలు - భాషా సంస్కృతుల పరిశీలన" పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉత్పత్తికీ వందలాది ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో ఉత్పత్తుల నాణ్యత కన్నా వినియోగదారుల భావోద్వేగాలను ప్రభావితం చేయడం ఉత్పత్తిదారులకు తప్పనిసరి అవుతోందని ఆయన చెప్పారు. అయితే ఈ క్రమంలో ప్రకటనలపై ఉన్న దష్టి వస్తువు నాణ్యతపైన లేకపోవడం, వినియోగదారులకు అవసరం లేని వస్తువులను కూడా అత్యవసరాలుగా భావిస్తున్నట్లు తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షులు పి.విజయబాబు మాట్లాడుతూ షరీఫ్ డాక్టరేటు పొందడం కోసం కాకుండా ఒక సామాజిక బాధ్యతతో పరిశోధన చేశారని అభినందించారు. మన జీవితాలపై వాణిజ్య ప్రకటనల మానసిక ప్రభావాన్ని అర్థం చేసుకోవడాని ఈ పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. ప్రముఖ కవి అనిల్ డానీ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య మానవులను ప్రతి రోజూ ప్రభావితం చేసే అంశంపై పరిశోధన చేసిన షరీఫ్‌ను అభినందించారు. సాహిత్య విమర్శకులు నండూరి రాజగోపాల్ పుస్తకాన్ని పరిచయం చేస్తూ మనకు తెలియకుండానే మనం ప్రతి రోజూ ప్రకటనల ఆకర్షణల వలయంలో ఎలా చిక్కుకుపోతున్నామో షరీఫ్ తన పుస్తకంలో వివరించారని చెప్పారు. మన జీవితంలో ఎంతో అవసరమైన ఎరుకను కల్పించేందుకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధ్యక్షురాలు జి అనిత సభలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.కె.హేమచంద్రారెడ్డి